


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నేడు కొడంగల్‌లో మంత్రుల పర్యటన

**కొడంగల్, డిసెంబర్ 5(ప్రభాతవార్త)** కొడంగల్ మండలంలో శుక్రవారం రాష్ట్ర మంత్రులు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. కొడంగల్ పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో నూతనంగా రూ.11కోట్లతో నిర్మించిన హరే కృష్ణ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించే కేంద్రాన్ని మంత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని నూతన మూడు మండలాలు దుద్యాల, కొత్తపల్లి, గుండుమాల్ మండల కాంప్లెక్స్‌ల నిర్మాణానికి ఒక్కో మండలానికి రూ.8.30కోట్లతో పాటు కొడంగల్, కోస్గీ మున్సిపాలిటీల అభివృద్ధికి గాను మంజూరైన రూ.15కోట్ల పనులకు మంత్రులు శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు. సమావే శంలో కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్, పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, వెంకట్‌రెడ్డి, నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, పర్సాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మల్లిఖారర్జున్, అసీఫ్‌ఖాన్ తదితరులున్నారు.

## కలెక్టరేట్ నుంచి 2కె రన్



2కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 5, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజాపాలన- విజయోత్సవాలను, సిఎం కప్-2024ను పురస్కరించుకుని 2కె రన్ కార్యక్రమాన్ని అధికారులకు, సిబ్బందికి నిర్వహించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుంచి 2కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా అధికారులతో డివైఎస్ఓ, జిల్లా ఎస్సీ డవలప్‌మెంట్ ఆఫీసర్, కలెక్టరేట్ పలువురు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. సిఎం కప్ -2024 సందర్భంగ స్పోర్ట్స్ నిర్వాహణపై 2కె రన్, ర్యాలీని నిర్వహించారు.

## ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..?

### మాజీ మంత్రి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం : మాజీ ఎమ్మెల్యే



మాట్లాతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, డిసెంబరు 5 (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, పోలీసు వ్యవస్థను అడ్డుగా పెట్టుకొని అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి మాజీ మంత్రి హరీష్‌రావుపై ఫిర్యాదు చేస్తే కేసులను బనాయిస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసని బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్‌పై ఉందన్న విషయాన్ని పాలకులు గ్రహిస్తే మంచిదని సూచించారు. సర్కారు పనితీరును ఎండగడితే పోలీసులతో బెదిరిస్తూ ఇష్టానుసారంగా అరెస్టులకు పాల్పడడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తూ కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి ఎన్నో గొప్ప పథకాలను అమలు చేసిన గొప్ప నాయకుడు, ఓటమి ఎరుగని ప్రజా నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావును అరెస్టు చేయడం దురదృష్టకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణిని అవలంభిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని, అధికార దాహంతో కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడం రాజకీయ ధర్మం కాదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి హరీష్‌రావును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హరీష్ రావుకు మద్దతుగా యావత్ తెలంగాణా ప్రజానీకం ఉందనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని సూచించారు.

## దివ్యాంగులు అంటే..దివ్య పురుషులు..

### దివ్యాంగులను పట్టించుకోని వారే అసలైన వికలాంగులు : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్




సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** దివ్యాంగుల పేరులోనే దివ్యం ఉందని, దివ్యాంగులు అంటే దివ్య పురుషులని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్‌చిట్టంపల్లి డీపీఆర్‌సీ భవనంలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగులు మిగిలిన అందరితో సమానమని, సమాజంలో వారు కూడా భాగమని అన్నారు. దివ్యాంగులు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురయ్యారని, మానవత్వంతో ఇప్పుడు సహాయం చేద్దామంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేవని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పుడు ఏ మంచి పని చేద్దామన్నా రాష్ట్ర ప్రభుత్వానికి వీలు కాని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి కష్టకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేశామని, ఆర్థిక పరిస్థితి మెరుగైతే మిగిలిన హామీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. కొంత కాలం ఒపిక పడితే అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు మానవత్వం కలిగి ఉండాలని, వారిని మనతో సమానంగా చూడాలని తెలిపారు. దివ్యాంగులపై చిన్న చూపు ఉండకూడదని, ఏ సమస్యల నైనా విస్మరించవచ్చు కాని, దివ్యాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. దివ్యాంగుల సమస్యలను పట్టించుకోని వారే నిజమైన వైకల్యం ఉన్నవారని వ్యాఖ్యానించారు. గతంలో దివ్యాంగులకు పెన్షన్ లేని కారణంగా ఇబ్బందులు పడేవారని, గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తుండడంతో ప్రస్తుతం ఇబ్బందులు తగ్గాయని తెలిపారు. దివ్యాంగులు ఒకరిపై ఆధారపడకుండా స్వంతంగా బతకడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో స్పెషల్ కోటాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో స్వంతంగా వ్యాపారాలు చేసుకుని స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో బతకాలన్నారు. వికలాంగులు తమ లోపాన్ని అదిగమించి అనేక రంగాలలో రాణిస్తున్నారుని, అంగవైకల్యాన్ని అధిగమించి స్టిఫేన్ హాకింగ్ ప్రపంచ ప్రసిద్ధ భౌగోళిక శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పరంగా దివ్యాంగులకు ఏ సహాయం చేయడానికైనా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాయని అన్నారు. తమ గ్యాక్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిల్‌లు, ఇతర పరికరాలు కావలసిన వారికి చేయూత అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగుల క్రీడలలో విజేతలకు స్పీకర్ బహుమతులు అందజేశారు.





జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంసీపీఐ(యు) నాయకులు

## జిల్లా కలెక్టర్‌కు ఎంసిపిఐ(యు)వినతి

**వికారాబాద్ రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడంలో భాగంగా గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎంసిపిఐ (యు) జిల్లా కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీల తోపాటు అనేక వాగ్దానాలు చేసిందని, వాటిలో అమలు కానివి వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నట్లు కనిపిస్తున్నా, ఇప్పటికీ రైతుల సమస్యలు, 6 గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజా ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు)వికారాబాద్ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి పి.శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు వై.సంఘమ్మ, పట్నం నర్సింహులు, ఎం.రూప్లా నాయక్, సిహెచ్ అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బండారు దత్తాత్రేయ సహకారం మరువలేనిది

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



గవర్నర్ బండారు దత్తాత్రేయకు నమస్కరిస్తున్న శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఛండీఘడ్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ బండారు దత్తాత్రేయను నెల్లి శ్రీవర్ధన్ రెడ్డితో పాటు బీజేపీ నాయకులు జక్కా రఘునందన్ రెడ్డి, సుంకాల శ్రీనివాస్‌లు కలుసుకొని పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి గత 35 ఏళ్ల పాటు పనిచేసిన నేత బండారు దత్తాత్రేయ అని కొనియాడారు. సిద్ధాంతాలకు కట్టుబడి గొప్ప రాజకీయ నీతిని పాటించిన బండారు దత్తాత్రేయ పార్టీకి ఆదర్శమని అన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనికీ చేసిన కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్‌నగర్ ఈవీఎం డోడౌన్స్‌ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రి గధులను కలెక్టర్ సి. నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెకర్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ... ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం భద్రపరిచిన గోడౌన్‌కు వారి సమక్షంలో సీల్ వేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహాసీల్దార్, వేర్‌హౌస్ ఇంచార్జి బొమ్మ రాములు, రాజువర్ధన్‌రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ కె. రఘు, టెక్నికల్ మేనేజర్ రంగారెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, సిపిఐ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌కు సీల్ వేయిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## ఘట్‌కేసర్ రోడ్డు అభివృద్ధికి రూ.30 కోట్లు

### హెచ్‌ఆర్‌డీసీ నుంచి మంజూరు: చైర్‌పర్సన్



ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ తదితరులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో రోడ్డు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లు మంజూరు చేసిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. హైదరాబాద్ రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌ఆర్‌డిసీఎల్) ఆధ్వర్యంలో పట్టణ స్థానిక సంస్థల్లో లింక్ ప్రాజెక్ట్ రోడ్ పేజ్-3 పనుల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు రూ.1,500 కోట్లతో చేపట్టనున్న 120 కిలోమీటర్ల 49 రోడ్ల పనులకు శ ంకుస్థాపన చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఈకార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. హెచ్‌ఆర్‌డీసీ పనుల్లో భాగంగా ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో శివారెడ్డిగూడ నుంచి మాధవరెడ్డి వంతెన వరకు 2.5 కిలోమీటర్ల దూరం పట్టణంలో వంద అడుగుల మేర రోడ్డు నిర్మాణం చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణతో మరింత సౌలభ్యం కల్గుతుందని చైర్‌పర్సన్ పావనియాదవ్ తెలిపారు. ఆమె వెంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతి నర్సింగ్‌రావు, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, ఎన్ఎస్‌యుఐ నాయకుడు చందుపట్ల సాయిచరణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## త్వరలో షాద్‌నగర్‌లో బస్తీ దవాఖాన

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న వైద్యారోగ్య శాఖ అధికారులు

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ బస్తీ దవాఖాన ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య శాఖ అధికారులు అర్బన్ హెల్త్ డాక్టర్ వినోద్, వెటర్నరీ, చైల్డ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పూనమ్, డీపీవో ఎన్‌హెచ్‌ఎం అక్రమ్, షాద్‌నగర్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి బస్తీ దవాఖానాకు సంబంధించిన విషయాలను ప్రస్తావించారు. ఎమ్మెల్యే శంకర్ చొరవ తీసుకొని పాత మార్కెట్‌లో ఉన్న అగ్రికల్చర్ పాత కార్యాలయాన్ని బస్తీ దవాఖానాకు కేటాయించినట్లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ బస్తీ దవాఖాన పేద ప్రజలకు ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ సహకారంతో ఒకటి, రెండు నెలల్లో అన్ని హంగులతో దవాఖానను నూతనీకరించి ప్రజలకు వైద్యం అందించే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారని తెలిపారు. జిల్లా స్థాయి అధికారలు ఓల్డ్ మార్కెట్ యార్డులోని బస్తీ దవాఖానా బిల్డింగ్‌ను పరిశీలించారు.

## డికె అరుణను టార్గెట్ చేయాల్సిన పనిలేదు

### పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పద్ధతి మార్చుకోండి

### షాద్‌నగర్ కాంగ్రెస్ నేతల హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయంగా పబ్బం గడుపుతూ ఇతరులను విమర్శించడం బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి తగదని, పాలమూరు ఎంపీ డీకే అరుణను కాంగ్రెస్ పార్టీ అణగదొక్కాల్సిన పనిలేదని షాద్‌నగర్ కాంగ్రెస్ నేతలు పలువురు స్పష్టం చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, చటాన్‌పల్లి కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ తాలుకా చైర్మన్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, కేశంపేట మండల సీనియర్ నాయకుడు లంకాల సురేష్ రెడ్డి, మైనార్టీ నేత ఇబ్రహీం తదితరులు మీడియా సమావేశంలో బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను విమర్శించేంత స్థాయి ఆయనకు లేదని, నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియలో ఎలా ముందడుగు వేయాలో ఎమ్మెల్యేకు తెలుసని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం మంజూరైన నిధులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మరో రూ.90 కోట్లు తమ ఎమ్మెల్యే మంజూరు చేయించారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే రూ.47 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, అప్పట్లో ఎన్నికలు జరగడం, తెలంగాణ రాష్ట్రం రావడం, అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గత పదేళ్ల కాలయాపన చేయడం జరిగిందన్నారు. అంతేకాదు బీఆర్ఎస్ నాయకుల ఇళ్లను కూల్చకుండా డిజైన్ అనుకూలంగా మార్పు చేసుకొని భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు కల్పించే విధంగా వ్యవహరించారని మండిపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి హయాంలో నిధులు మంజూరైన అంశాన్ని మర్చిపోకూడదని అన్నారు. వాస్తవాలను వక్రీకరించి మాట్లాడడం విష్ణువర్ధన్ రెడ్డికి తగదని హెచ్చరించారు. ఏడాది పాలనపై విజయోత్సవాలు చేసుకోవడం బీజేపీకి కంటగింపుగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ఏడాది పాలనలోనే రైతులకు రుణమాఫీ, యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పంటలకు బోనస్, తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేపడుతున్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజలకు వెండి పట్టాగొలుసులు పంచుతామని టోకెన్లు ఇచ్చిన నాయకుడు అవి ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు. పేదలకు అంబలి పంపిణీ, యువతకు పరిశ్రమల్లో ఉద్యోగాలు ఎందుకు ఇవ్వడం లేదని దెప్పిపొడిచారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే ఖబర్దార్ అని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు కృష్ణారెడ్డి, అగ్గనూరు బస్వం, యాదగిరి యాదవ్, గంగమోని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో కలెక్షన్ కింగులు కలెక్టర్లే

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘాటు వ్యాఖ్యలు

### వీఆర్‌ఏల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తా

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులకు వీఆర్‌ఏల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని, ఆ ప్రభుత్వ హయాంలో కలెక్టర్లు కలెక్షన్ కింగులుగా మారి అక్రమాలకు పాల్పడ్డ వ్యవహారాలు ఇప్పుడు బయటపడుతున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం జీవో నెం.81 ప్రకారం 61 సంవత్సరాల వయస్సు పైబడిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇప్పించుట గురించి అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గంలోని పలువురు వీఆర్‌ఏలు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని వీఆర్‌ఏల జీవితాలను బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. చిరు ఉద్యోగులపై బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు తడాఖా చూపించి అవినీతి అక్రమాలు చేసే వారిని మాత్రం ప్రోత్సహించారన్నారు. ధరణి పేరిట విచ్చలవిడిగా పరిపాలనను విధ్వంసం చేశారని, ఇందుకు నిదర్శనమే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అమోయ్ కుమార్ నిర్వాకమన్నారు. గతంలో తాను కలెక్టర్‌లే కలెక్షన్ కింగులుగా మారారని పలు సందర్భాల్లో, సమావేశాల్లోనూ చెప్పడం జరిగిందన్నారు.

## ఘట్‌కేసర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సంజీవరెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బొక్క సంజీవరెడ్డి తిరిగి ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా బొక్కోనిగూడకు చెందిన సంజీవరెడ్డి రెండోసారి అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు. గత రెండు నెలల క్రితం నిర్వహించిన ఎన్నికల్లో ముగ్గురు నాయకులు అధ్యక్ష పదవికి పోటీపడగా ఫలితాలు వెలువడగా సంజీవరెడ్డి గెలుపొందినట్లు ప్రకటించారు. ఈమేరకు గురువారం మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ సంజీవరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, పీఎంసీ ఉపమేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, మేడ్చల్ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, గడ్డిఅన్నారం ఎఎంసీ డైరక్టర్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు ఎం.రహిముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



సంజీవరెడ్డిని సన్మానిస్తున్న వజ్రేశ్‌యాదవ్

## చేవెళ్ల ఎమ్మెల్యేది ఊసరవెల్లి రాజకీయం

### బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దశరథ్

**చేవెళ్ళ, డిసెంబరు 5, ప్రభాతవార్త**

చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యకు మతి భ్రమించి మట్లాడుతున్నాడని, చేవెళ్ల ఏమ్మెల్యేగా రెండు పర్యాయాలుగా కోనసాగుతున్నావని, రోడ్డు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వంను అడిగిన దాఖలాలు లేవని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ అన్నారు. గురువారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని అనుభవిచి అధికారం పోగానే ఊసరవెల్లిలాగా పార్టీ మారి కాంగ్రేస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నావ న్నారు. పైరవీల కోసమే పార్టీ మారిన సంగతి ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే అపార్టీలోకి వెల్లి పబ్బం గడుపుకునే చరిత్ర నీదని, ఏమ్మెల్యేగా ఏ రోజైన నియోజకవర్గం కోసం పాటుపడ్డావాలని నిలదీశారు. బిఆర్ఎస్ ప్రభుత్వలో రెండు పర్యాయాలు ఏమ్మెల్యేగా పనిచేసిన కాలంలో నెలలో మూడు పది సార్టు మాజీ ఎంసి కెసిఆర్‌ను కలిసి కాళ్ల మోక్కినావు తప్పా ఏనాడు రోడ్డు కోసం అడుగలేదన్నారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టెనీరు బిఆర్ఎస్‌ను విమర్శించే స్థాయి కాదన్నారు. ఏమ్మెల్యేగా నీవు పైరవీల కోసం తమకుటుంబం లాభం కోసం మాత్రమే పనిచేస్తున్నావన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని నాశం చేసిన నీవు బిఆర్ఎస్ పార్టీ కోసం మాట్టాడే నైతిక హక్కులేదన్నారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులను ఏనాడు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. మన్నెగూడ నుండి కొడంగల్ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు పనులను పూర్తి చేశామన్నారు. బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లితే మాత్రం సహించేదిలేదన్నారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులుగా సిద్దారెడ్డి

**మనూర్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండల కేంద్రమైన మనూర్ గ్రామానికి చెందిన గంపలి సిద్దారెడ్డి (సంగారెడ్డి) ఎన్నికయ్యారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పదవి కోసం 14 మంది అభ్యర్థులు పోటీ చేయగా మండలానికి చెందిన ఇరువురి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మండల కేంద్రమైన మనూర్ మాజీ ఎంపిటిసి సభ్యుడి తనయుడు సిద్దారెడ్డికి 4997 కోట్లు దక్కించుకోగా మండలంలోని దుదిగొండ గ్రామానికి చెందిన శివకాంత్ పాటిల్‌కు 3486 ఓట్లు పోలవడంతో 1511 ఓట్ల మెజార్టీతో సిద్దారెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎంపికైనట్లు పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎంపికైన సిద్దారెడ్డిని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిలు శాలువాలతో సత్కరించి అభినందించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పెద్ద సహకారం, సూచనలతో తన వంతు సహకారం అందిస్తానని సిద్దారెడ్డి పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు సిద్దారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆకాస్‌రావు పాటిల్ ఎన్నికయ్యారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య**

**పాపన్నపేట, డిసెంబరు 5, ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని ఎల్లాపూర్‌లో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య పశుపోషణ, ఉచిత కృత్రిమ గంర్బధారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. శిబిరంలో పశువులకు ఉచితంగా కృత్రిమ గర్భధారణ చేయించారు. సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించి మేలు జాతి దూడలను పొందాలని రైతులకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున పాటిల్, డాక్టర్ సౌమ్యరెడ్డి, డాక్టర్ ప్రవీణ్, జూనియర్ వెటర్నరీ అధికారి సతీష్ కుమార్, సలావుద్దీన్, గోపాల్, శివాజీ, శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**-59 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులు**

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నారాయణఖేడ్, నిజాంపేట్ మండలాలకు చెందిన 59 మంది లబ్దిదారులకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రది పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2 నుంచి 3 సంవత్సరాల వరకు చెక్కులు అందేవి కాదని, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అని తెలిస్తే అసలు చెక్కులే పంపిణి చేసేవారు కాదని విచారం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభఉత్వం చేసిన అప్పులను, చిన్నాభిన్నం చేసిన ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం చక్కదిద్దుతోందన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ తహసీల్దార్ నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, నాయకులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు మాజీద్, హన్మాండ్లు, రమేష్ చౌహాన్, వినోద్‌పాటిల్, పండరిరెడ్డి, ముంతాజ్ సేట్, లింగారెడ్డి, మాణిక్యం, నారాయణ శ్రీకాంత్‌రెడ్డి, రాధ కిషన్ సేట్, శ్రీకాంత్, బాబ్యా నాయక్, హన్మంతు, అంజిరెడ్డి, సంగమేష్, హన్మరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ

**మునిపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి 10వ తరగతి విద్యార్థులతో సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వాహణ గురించి అడిగితెలుసుకున్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని, తెల్లవారు జాము 5 గంటలకే నిద్ర లేచి చదువుకోవాలన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్నం భోజనం, గుడ్లు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర విషయాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సాబెర్‌ను డిఈఓ వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు.

**-బుదేర పాఠశాలను సందర్శించిన ఎంఈఓ...**

మండల పరిధిలోని బుదేర గ్రామంలోని ఉర్దూ మీడియం, ఎంపిపిఎస్ పాఠశాలలను గురువారం మండల విద్యాధికారి భీమ్‌సింగ్ సందర్శించారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యా భోదన, విద్యార్థుల ప్రగతిపై ఎంఈఓ ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి ఎంఈఓ సహపంక్తి భోజనం చేశారు.

## మండలంలో ఘనంగా మృతిక దినోత్సవం

**న్యాల్‌కల్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రపంచ మృతిక దినోత్సవాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతు వేదికలో అధికారులు, రైతులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని హద్నూర్ గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ పాల్గొని రైతులకు నేలపై, వ్యవసాయ సాగుపై అవగాహన కల్పించారు. ఎరువుల వినయోగం, నేలలో పోషకాలు ఎంత మోతాదులో ఉన్నవి తెలుసుకునేందుకు రైతులు విధిగా నేల పరీక్షలు చేయించుకోవాలన్నారు. మట్టి పరీక్ష ఫలితాలను అనుసరించి ఎరువులను వినియోగించాల్సి ఉంటుందన్నారు. సేంద్రీయ ఎరువుల వినియోగం, పచ్చిరొట్టె ఎరువులనే వినియోగించాలని, రసాయన ఎరువులకు దూరంగా ఉండాలని రైతులకు సూచించారు. హుసెల్లి, రేజింతల్, మామిడ్గి, న్యాల్‌కల్, ముంగి, చాల్కి, హుసేన్‌నగర్ గ్రామాల్లోని రైతు వేదికల్లో ఏఈఓలు మాధవి, సన్నిత్‌రెడ్డి, రమేష్, అర్చన, సుమలత, సాయికిరణ్‌రెడ్డి, నగేష్‌లు రైతులకు అవగాహన నిర్వహించారు. హద్నూర్ కార్యక్రమంలో హద్నూ ర్ ఏఈఓ సాయిలు, రైతులు నర్సింహారెడ్డి, గుండారెడ్డి, జైపాల్‌రెడ్డి, రమేష్, మాణిక్‌రెడ్డి, వలియోద్దిన్ పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణతోనే మానవ మనుగడ

**జహీరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అడవుల సంరక్షణతోనే మానవ మనుగడ అధారపడి ఉంటుందని అడువులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జహీరాబాద్ డివిజన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి సలీమా అఫ్రోజ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకుని పట్టణ శివారులోని ముకింబాగ్ ఫారెస్ట్‌లో విద్యా భారతి స్కూల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన అడవుల సంరక్షణ కార్యక్రమంలో సలీమా అఫ్రోజ్ మాట్లాడుతూ అడవులు కార్బన్‌డయాక్సైడ్ తీసుకుని స్వచ్ఛమైన గాలిని మనకు అందచేస్తుందని గుర్తు చేశారు. అడవులతో వర్షాలు విరివిగా కురిసే అవకాశాలు ఉంటాయన్నారు. అడవులతో కంట కలప కొరత తీరుతుందన్నారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి బాలకృష్ణ, రాజు బీట్ ఆఫీసర్స్ గంగాభవాని, సంతోషి, ఫారెస్ట్ సిబ్బంది ఎండి అజాముద్దీన్, హిమాయత్ అలీ, సంజులతో పాటు పాఠశాల కారస్పాండెంట్ టి కృష్ణరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు మండలాలకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక

**శామీర్‌పేట, డిసెంబరు 5, ప్రభాతవార్త**

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను యూత్ కాంగ్రెస్ సభ్యులు ఆన్‌లైన్ ఓటింగ్ పద్దతిలో వారిని ఎన్నుకున్నారు. శామీర్‌పేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బండి శ్రీకర్‌రెడ్డి (అలియాబాద్), మూడుచింతలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ర్యాకల శ్రీకాంత్‌గౌడ్(ఎంపిపల్లి)లు ఎన్నికయ్యారు. అయితే ఈ సారి వినూత్నంగ ఆన్‌లైన్ ఓటింగ్‌ను యువజన కాంగ్రెస్ సభ్యులతో నిర్వహించటం జరిగింది. ఈ ఫలితాల్లో శామీర్‌పేట మండల యువ జన కాంగ్రెస్ అధ్యక్షులుగా బండి శ్రీకర్‌రెడ్డి ఎన్నిక కాగా, మూడు చింతలపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ర్యాకల శ్రీకాంత్‌గౌడ్‌లు ఎన్నిక కావటంతో మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, పలువురు కాంగ్రెస్ నాయకులు వారిని అభినందించారు.

# రాంబల్ నాయక్ ఖబడ్దార్

**గిరిజన నాయకులా లేక హరీష్‌రావు, కౌశిక్ రెడ్డిల తొత్తులా..?**
**లంబాడీల కోసం పోరాటమా.. లేక హరీష్‌రావు కోసం ఆరాటమా..?**
**షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్**

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** లంబాడీ హక్కుల పోరాట సమితి అని పేరు పెట్టుకొని ఒక పార్టీ నాయకుల కోసం రాజకీయ భవిష్యత్తు కోసం లంబాడీల ఆత్మగౌరవాన్ని బీఆర్ఎస్ పార్టీ దగ్గర తాకట్టు పెట్టిన మీరు.. మీ బతుకులు కేవలం హరీష్‌రావు లాంటి నాయకుల మోచేతి నీళ్ల తాగడానికే పరిమితమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెహ్రూ పవాన్ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లంబాడీ హక్కుల పోరాట సమితికి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉన్న రాంబల్ నాయక్ ఏనాడైనా లంబాడీల కోసం గానీ, వారి జీవితాల కోసం గానీ ఏమైనా చేశారా..? హరీష్‌రావు లాంటి నాయకుల గురించి పడే బాధలో ఒకవంతైనా మా గురించి బాధపడ్డారా అని ప్రశ్నించారు. మీరు రాష్ట్ర గిరిజన నాయకుల ప్రతినిధులా లేక హరీష్ రావు, కౌశిక్ రెడ్డిల తొత్తులా అని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ మీద అందులో నాయకుల మీద పెట్టిన శ్రద్ధ కొంచమైనా మా గిరిజనుల మీద పెట్టి ఉంటే రాష్ట్ర గిరిజనుల జీవితాలు మరోలా ఉండేవన్నారు. మీ కోసం, మీ రాజకీయ ప్రయోజనాల కోసం లంబాడీల పేరు వాడుకోవడం సమంజసం కాదని హితవు పలికారు. రాంబల్ నాయక్ లాంటి గిరిజన నాయకులను చూస్తుంటే మీరు చేసేది, లంబాడీల పోరాటమా లేక హరీష్ రావు కోసం ఆరాటమా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. పదేళ్ల మీ నాయకుల రాక్షస పాలనలో మీరు చేసిన కర్మల ఫలితమే నేడు మిమ్మల్ని ఈ విధంగా వెంటాడుతోందని అన్నారు. రాష్ట్రాన్ని, ప్రజలను గాలికొదిలేసి పదేళ్ల జీ జేబులు నింపుకోవడానికే సరిపోయిందని విమర్శించారు. రాష్ట్రాన్ని నిలువునా దోచుకొని, ప్రజల జీవితాలను అగమ్యగోచరంగా మార్చారని తెలిపారు. రాంబల్ నాయక్ అన్నచందంగానే మిమ్మల్ని మేము ప్రశ్నిస్తున్నాము మీరు చేస్తే సంసారం, ఇతరులు చేస్తే వ్యభిచారమా..? పదేళ్ల మీ పాలనలో ఎంతమంది అమాయకులపై తప్పుడు కేసులు పెట్టించి, ఎన్ని ప్రశ్నించే గొంతుకలను నొక్కారో మీరు తెలియదా అని ప్రశ్నించారు. మా నాయకులను బెడ్‌రూమ్‌లలోకి వెళ్లి మరీ అరెస్టు చేయించింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఈ రోజు తెలంగాణ పోలీసులను వారి విధులకు ఆటంకం కలిగించి, పోలీస్ స్టేషన్‌లోనే వారి మీద విర్రవీగిన కౌశిక్ రెడ్డికి, ఆయనకు వత్తాసు పలికిన హరీష్ రావు లాంటి నాయకులను చంచాగిరి చేయడానికి మీకు సిగ్గులేదా అని వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే సరికొత్త సింపీ డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ పాలనలో, రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం మునుపెన్నడూ లేని అభివృద్ధిని సాధిస్తుందని స్పష్టం చేశారు.



ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కొమ్మూరి

## ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించిన కొమ్మూరి

**చేర్యాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త** చేర్యాల పట్టణంలోని బీడికాలనిలో నూతనంగా నిర్మిస్తున్న 30పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గురువారం పరిశీలించారు. నిర్మాణ పను ల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు తెలిపారు. ఆయనతో కొమ్మూరవి, మంచాల చిరంజీవులు, పూర్మ ఆగంరెడ్డి, మహదేవుని శ్రీని వాస్, దాసరి శ్రీకాంత్, ముస్త్యాల యాదగిరి, కర్క సంతోష్‌రెడ్డి, రాకేష్, కమలాకర్, కాత శ్రీనివాస్, తాటికొండ సదానందం, బండి శ్రీనివాస్, మేడిచెల్మి రాకేష్, పెద్దుట్ల మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సమస్యల్లో కస్తూర్బా, గురుకుల పాఠశాలలు

**సందర్శించిన బీఆర్ఎస్వీ నాయకులు**



**చేర్యాల/దూళిమిట్ట డిసెంబర్ 5, ప్రభాతవార్త** రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు చేర్యాల, మద్దూరు మండలాల్లోని కస్తూర్బాగాంధీ, గురుకుల పాఠశాలలను బీఆర్ఎస్వీ నాయకులు సందర్శించారు. ఆ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యర్శులు జింకల పర్వతాలు యాదవ్, జంగిడి కమలాకర్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు ఏడాది కావస్తున్న గత ప్రభుత్వ హాయంలో పాఠశాలలకు ఇచ్చిన దుస్తువులు, బూట్లు, బెడ్‌షీట్లలను విద్యార్థులకు అందించలేదని పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు కూడా కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగ విఫలమైదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సన్నబియ్యం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించిదన్నారు. ఇప్పటికైన విద్యార్థులపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరైంది కాదని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మంగోలు చంటి, శివగారి అంజయ్య, కోతి దాసు, ఏర్పుల మహేష్, రాజేష్, యాట బిక్షపతి, శ్రీశైలం, సాగర్, కిషోర్ విద్యార్థి నాయకులు ఉన్నారు.

## నేలను కాపాడుకుంటేనే భవిష్యత్తుకు భద్రత

**ఏవో బి.రామకృష్ణ**

**దూళిమిట్ట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా రైతులకు మండల వ్యవసాయ అధికారి బి.రామకృష్ణ మద్దూరు రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణ మాట్లాడుతూ అపారమైన వనరులతో నేల ఎంతో ముఖ్యమైనదని భవిష్యత్తు తరాలకు సారవంతమైన నేల అందించడం మన బాధ్యతని తెలిపారు. భూమి సారవంతంగా ఉండడానికి రసాయనక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి అలాగే ముఖ్యంగా వరి కోయలు కాల్చడం ద్వారా కోటానుకోట్ల సూక్ష్మజీవులు చనిపోతాయని వాటిని సంరక్షించడం, నేలను కాపాడుకోవడానికి పచ్చి రొట్టె వాడకం జనుము జీలుగా పిల్లి పెసర ద్వారా నేల సారవంతం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క రైతు మట్టిని పరిక్షించి తగిన పద్దతిలో సంరక్షిచుకోవాలని సూచించారు. నేలను కాపాడుకుంటేనే మన భవిష్యత్తుకు భద్రతని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఈవో రాజు, అఖిల్, దూళిమిట్ల ఏఈవోలు రాధిక, అనూష, కల్పన పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**శివ్వంపేట, డిసెంబర్ 05 ( ప్రభాతవార్త)**

మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన నీరుడి యాదయ్య ఆకస్మితంగా మృతి చెందగా గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మన్ వెం కట్రాంరెడ్డి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆకస్మి తంగా మృతి చెందిన యాదయ్య కుటుంబానికి ఎల్లవేళ ఆదుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మైసయ్య యా దవ్ , నాయకులు, కృష్ణ, లక్ష్మణ్, దుబ్బ సత్యనారాయణ, నాగరాజు, నర్సింలు గౌడ్, లింగం, నాగరాజ్, వెంకటేష్, కుమ్మరి ఆంజనేయులు, దుబ్బా శేఖర్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళా మణులు

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

**వికారాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** మహాలక్ష్మీ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా వికారాబాద్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 4 అమలవుతున్నాయని, ఈ ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అధికారంలోకి వచ్చిన 24 గంటలలోనే అమలు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళా ప్రయాణికులు పెరగడంతో, బస్సులలో రద్దీ పెరిగిందని తెలిపారు. వికారాబాద్ బస్ డిపోకు యాభై నూతన బస్సులు కావాలని మంత్రిని కోరితే, 6 బస్సులు పంపారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయ్యాక ఆర్థిక పరిస్థితులు ఇప్పుడిప్పుడే చక్కబడుతున్నాయని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంతో పాటుగా జిల్లాలో గత పదేళ్ళలో రోడ్లు సరిగ్గా లేక ప్రయాణాలు చేయలేని పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి రోడ్ల అభివృద్ధికి రూ.260 కోట్లు మంజూరు చేశారన్నారు. ఆర్టీసీ లాభాల బాటలో పయనించడానికి సిబ్బంది తమ వంతు కృషి చేయాలని సూచించారు. సమయానికి బస్సులు నడిపి. ఎక్కువ లాభాలు వచ్చే రూట్లలో బస్సులను నడిపేలా చూడాలన్నారు. వికారాబాద్ బస్టాండ్‌ను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డిపో మేనేజర్ అరుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్‌రావు అరెస్టు దుర్మార్గపు చర్య

**-బిఆర్ఎస్ నేత నామ రవికిరణ్**

**జహీరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలను, ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టులు చేయడాన్ని ఆపుకోవాలని బిఆర్ఎస్ నేత, నామ రవికిరణ్ హెచ్చరించారు. గురువారం నామ రవికిరణ్ మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రశ్నించే గొంతులను నొక్కేయడమే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణను రావణ కాష్టం చేస్తున్న రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి శూన్యమని దుయ్యబట్టారు. అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును వెంటనే భేషరతుగా విడుదల చేయాలని రవికిరణ్ డిమాండ్ చేశారు.

## బోనాల జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**మనూర్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధన్వార్ గ్రామంలో గురువారం నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల జాతరకు మాజీ ఎమ్మెల్యేమహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరయ్యారు. జాతరకు చేరుకున్న మాజీ ఎమ్యెల్యేను జాతర నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. పోచమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్, మాఈజ మండల కో-ఆప్షన్ సభ్యులు సలీం, మాజీ సర్పంచ్‌లు రాజు పాటిల్, రాజు, నాయకులు సిద్దు, కిషన్‌రావు, గులాం, అనిల్ పాటిల్, వెంక్‌రావు పాటి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బోరంచ పోచమ్మను దర్శించుకున్న ఆకాషరావు పాటిల్

**మనూర్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న బోరంచ పోచమ్మ ఆలయాన్ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నూతనంగా తొలిమారు ఎన్నికైన ఆశాషరావు పాటిల్ గురువారం దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఆకాషరావు పాటిల్ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తన మొక్కుబడులు చెల్లించుకున్నారు. మండల పరిధిలోని పంచగామలో మాజీ ఎమ్మెల్యే, పిఎసి మాజీ చైర్మన్ పట్లోళ్ల కిష్టారెడ్డి ఘాట్ వద్ద కిష్టారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో నాయకులు దీపక్‌రెడ్డి, నారాయణఖేడ్ యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గిరిధర్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి బీరప్ప, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గొందిగామలో ప్రజా పాలన విజయోత్సవాలు



**నాగల్‌గిద్ద, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొందిగామలో గురువారం ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై, చేపడుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి, నాగపూర్ బసవరాజ్, అంగన్‌వాడి టీచర్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**వీటి మార్కెట్స్ మాసరాటి ఎంఎస్జీ రేసింగ్ భాగస్వామ్యం**

ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్షిప్ వీటి మార్కెట్స్ మాసరాటి ఎంఎస్జీ రేసింగ్తో తమ భాగస్వామ్యాన్ని సీజన్ 11లోనూ కంటిన్యూ చేస్తుంది. ఈ సీజన్ డిసెంబర్ ఏడున సావోపాలో ప్రారంభం కానుంది. సీజన్ 10 తర్వాత అత్యుత్తమ విజయాలకోసం మాసరాటి ఎంఎస్జీ రేసింగ్తో కలిసి నడుస్తుంది. ఫార్ములా ఈ సీజన్ కోసం జట్టులోకి స్టోఫెల్ వాండూర్న్ జేక్ హ్యూస్ రాక మరంత బలాన్ని ఇచ్చిందన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

## మా వేతనాలు పెంచండి

**ఎమ్మెల్యేకు రిసోర్స్ పర్సన్స్‌ల వినతి**

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ వేతనాలు పెంచాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పలువురు వినతిపత్రం అందజేశారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలు 2012వ సంవత్సరం నుండి 2018 వరకు ఎలాంటి జీతం లేకుండా అన్ని ప్రభుత్వ సర్వేలలో పాల్గొన్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. 2018లో నాలుగు వేల రూపాయల గౌరవ వేతనం ఎస్ఎల్ఎఫ్ ఖాతాల్లో వేస్తున్నారని, అయితే వారికి మున్సిపల్‌లో ఆరువేలు ఇస్తున్నారని అన్నారు. ఓడీఎస్ షాద్‌నగర్‌లో వందశాతం కావడానికి కారణం ఆర్పీలేనని తెలిపారు. శానిటేషన్, తడి, పొడి చెత్త, ఇంటి సర్వే, ఆధార్ లింక్, హరితహారం చెట్ల పంపిణీ, నిరక్షరాస్యత, స్వచ్ఛ సర్వేక్షన్, బీపీఎల్ సర్వే, డబుల్ బెడ్‌రూం సర్వే ఇలా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి సర్వేలో ఆర్పీల పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్పీల సమస్యపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు అనిత, విజయ, శైలజ, రెహానా, భవానీ, యాదమ్మ, మాధురి, శారద, లక్ష్మీ, సునిత, సత్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన డిఎల్‌పిఓ

**జహీరాబాద్ (మొగుడంపల్లి), డిసెంబరు 5, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల పరిధిలోని రాయిపల్లి తండా గ్రామ పంచాయితీ ఆవాస గ్రామం పర్వతాపూర్ గ్రామంలోని పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని గురువారం డిఎల్‌పిఓ అమృత పరిశీలించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించినట్లు అమృత పేర్కొన్నారు. రాయిపల్లి తండా పంచాయితీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. గ్రామంలోని పల్లె ప్రగతి పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపిఓ సంజయ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి సంగయ్యస్వామి, అంగన్‌వాడి టీచర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు అరెస్టును ఖండించిన నరోత్తం

**జహీరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎర్రుల నరోత్తం తీవ్రంగా ఖండించారు. గురువారం నరోత్తం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెష్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అధికార బలంతో అక్రమంగా అరెస్టులు చేయడం తగదని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులకు బిఆర్ఎస్ శ్రేణులు బయపడేది లేదని గుర్తు చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు

**సంగారెడ్డి మున్సిపాలిటి డిసెంబరు 5, ప్రభాతవార్త**

సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలకు మరియు ఈ నెల 9 నుండి చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్ లు తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్వ శిక్ష విభాగంలో సుమారుగా 19,360 మంది ఉద్యోగులు పనిచేస్తురన్నారు. ఉద్యోగులు ఏళ్ళ తరబడి పనిచేస్తున్నప్పటికీ, పనికి తగిన వేతనం లభించడం లేదని, కనీస గౌరవ వేతనంతో విధులు నిర్వహిస్తున్నారని, ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా సమ్మెను నివారించడానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును వెంటనే రెగ్యులరైజ్ చేయాలన్నారు.

## ప్రశ్నిస్తే కేసులు పెడతారా, కాంగ్రెస్ ప్రభుత్వమే శాశ్వతం కాదు .. ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డిబ్యూరో డిసెంబరు 5, ప్రభాతవార్త**

ప్రశ్నిస్తే కేసులు పెడతారా. కాంగ్రెస్ ప్రభుత్వమే శాశ్వతంకాదని, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. మాజీమంత్రి హరీష్ రావు అరెస్టును ఖండించారు. గురువారం హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి హరీష్ రావును, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లు కలిసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా చింత ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షస పాలన ొనసాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులో సంకెళ్లు తప్పవన్నారు. కాంగ్రెస్ నేతలకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ అయ్యింది.. అధికారులందరూ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి శాశ్వతం కాదని, ఆయన పతనం మొదలైందిని అన్నారు.

# ఉపాధ్యాయుల ఇష్టారాజ్యం

## పట్టించుకోని ఉన్నతాధికారులు

**నారాయణఖేడ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎన్నో లక్షలు ఖర్చు చేసి భవనాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమిస్తుంది. నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ గౌవర్నమెంట్ బాలుర పాఠశాలలో మాత్రం ఉపాద్యాయ సిబ్బంది మాత్రం తమకు ఇష్టం వచ్చినపుడ్పుడు వచ్చి మధ్యాహ్నం రెండు మూడు గంటల వెళుతున్న హెచ్ఎం న బి.శోభ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఉదయం తొమ్మిది గంటల 15 నిముషాలకు విద్యార్థులకు ప్రార్థన ప్రారంభం కావాల్సి ఉన్న ఈ పాఠశాలలో ఉదయం 9.25 గంటలకు కేవలం ఐదుగురు టీచర్లే ఉండటం గమనార్హం. పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తెలుగు, ఉర్దూ మిడియం పిల్లలు చదువుకుంటున్నారు. పాఠశాలలో సుమారుగా మూడు వందల వరకు విద్యార్థులు విద్యను అభ్యనిస్తుంటారు. నారాయణఖేడ్‌కు చుట్ట పక్కల గ్రామాల విద్యార్తులు చదువుకునేందుకు పాఠశాలకు వస్తుంటారు. ఉదయం తొమ్మిదిన్నర దాటిన ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులు విధులకు హాజరుకావడం లేదు. ఈ పాఠశాలలో టీచర్లు మొత్తం 17 మంది ఉండగా, నాన్ టీచింగ్ స్టాప్ ఆరుగురు పనిచేస్తున్నారు. ఇద్దరు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక ఆటెండర్ సెలవులో ఉన్నారని సిబ్బంది తెలిపారు. ఉదయం ప్రార్థన సమయంలో దాదాపుగా 22 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ప్రార్థన సమయంలో మాత్రం కేవలం ఐదుగురే సిబ్బంది ఉండటం విచిత్రంగా ఉంది. 9.40 నిముషాలకు కొందరు, దూర ప్రాంతాల నుంచి మెల్లగా వస్తున్నారు. ఉపాద్యాయుల కోసం విద్యార్థులు తరగతి గదుల్లో ఎదురుచూస్తున్నా పది గంటలకు 11 గంటలకు దర్జాగా ఉపా ధ్యాయులు వస్తుంటారని విద్యార్థులు ప్రభాత వార్తకు తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న ఉపాద్యాయుల తీరు మాత్రం మారడం లేదు. ఉపాద్యాయు లకు జీతభత్యాలు కూడా లక్షలు ఉన్న తమ కేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా అధికారుల తనిఖీలు లేక పోవడంతో ఉపాద్యాయులు తమ ఇష్టం వచ్చినపుడు వస్తూ మధ్యాహ్నం నుంచే వెళ్లిపోయినా హెచ్ం శోభ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థులు చెప్పడం గమనార్హం.



**తాగునీటి నల్లలా వద్ద అపరిశుభ్రత:** విద్యార్థుల కోసం తాగునీటి నల్లాలు ఏర్పాటు చేసిన అక్కడ నీరు చెత్త చెదారంతో నిండిపోయింది. నల్లాల వద్ద నీరు నిలుస్తుందని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో నీటి కొరత కూడా ఉందని భోజన సమయంలో నీళ్ల లేక పోవడంతో బయట హోటళ్ల లో నీళ్ల తాగుతున్నామని విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయానికి ఉపాధ్యాయులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**డిఈఓ.వెంకటేశ్వర్లు వివరణ:** ఈ విషయమై సంగారెడ్డి జిల్లా విద్యాదికాకి వెంకటేశంను వివరణ కొరగా ఉపాధ్యాయులు ప్రార్థన సమయంలో ఖచ్చితంగా ఉపాద్యాయులు రావాల్సిందేనని ఆయన అన్నారు. నేను పాఠశాల హెచ్ఎంతో మాట్లాడి సమయానికి రాని ఉపాద్యాయుల వివరాలు తెలుసుకుని నోటీసులు జారీ చేస్తానని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైన సరే కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.



దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న దివ్యాంగులు

## దివ్యాంగులను గౌరవించాలి

**నవాబుపేట డిసెంబర్ 5,ప్రభాతవార్త :** దివ్యాంగులను సాటిమనుషులతో సమానంగా వారిని గౌరవించాలని మండల ఇంచార్జీ విద్యాధికారి అబ్దుల్‌రహమలన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఐ ఇ ఆర్ పీ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పందర్భంగా ఆయన మాట్లడుతూ అంగవైకల్యం శాపం కాదని పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. ఎందరో ఇప్పటికే అరుదైనా రికార్డులు తసాధించి సత్తాచాటరని ఆత్మస్థైర్యంతో ఆయారంగాల్లో రాణించాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రభుత్వాలు దివ్యాంగులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నదని వాటిని సకాలంలో సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని చేప్పారు. దివ్యాంగులను తల్లితండ్రులు కూడా ఇష్టంతో చదివించి మంచి భవిష్యత్తును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లేక్స్ ప్రధానోపాద్యాయుడు మల్లేశం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయురాలు కవిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన చైర్మన్



విద్యార్థులతో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని కాచవాని సింగారం, ప్రతాప సింగారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను చైర్మన్ కొండల్ రెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. కాసేపు విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హరేకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అల్పాహార కేంద్రం ముస్తాబు



ప్రారంభానికి సిద్దమైన అల్పాహార వంటశాల భవనం

**కొడంగల్,డిసెంబర్ 5ప్రభాతవార్త**

విదద్యతో పాటు విద్యార్దులకు పోశకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం ఆసక్తి కనబరుస్తుంది.అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులకు అల్పాహారం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది.అందులో భాగంగా ముందుకు వచ్చిన హరే కృష్ణ ఫౌండేషన్ అద్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్దులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాలతో కూడిన అల్పాహారం అందించే దిశగా కొడంగల్ మార్కెట్ యార్డు సమీపంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు నూతనంగా నిర్మించారు.రూ.11 కోట్ల వ్యయంతో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు.అందులో షెడ్డు నిర్మాణానికి సింగరేణీ సంస్ద రూ.4.50కోట్లు ఇవ్వగా మైలాన్ లా య్బ్ వైఆర్‌టిసీ సంస్ద వారు సంవత్సరం పాటు ప్రతి నిత్యం ఉదయం వేళల్లో విద్యార్దులకు అల్పాహారం అందించేందుకు గాను రూ.6,50కోట్లు అందించారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కోస్గీ,మద్దూర్,కొత్తపల్లి,దుద్యాల,గుండుమాల్ తదితర 8 మండలాల్లోని 312 పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న సుమారు 27వేలకు పైగా విద్యార్దులకు ప్రతి నిత్యం అల్పాహారం అందించను న్నారు. ఇందుకుగాను కొడంగల్ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన కే ంద్రం ప్రారంబోత్సవానికి ముస్తాబైంది. శుక్రవారం రాష్ట్ర మంత్రులు దుది ళ్ళ శ్రీధర్‌బాబు,దామోదర్ రాజనరసింహ,జూపల్లి క్రిష్ణారావు, ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కేంద్రాన్ని ప్రారంబించను న్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

**కొడంగల్,డిసెంబర్ 5ప్రభాతవార్త**

అత్యవసర సమయాల్లో ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు గాను సీఎం సహయ నిధి పేదలకు ఓ వరం లాంటిదని గ్రామ కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు టి.భీమయ్య అన్నారు.సీఎం సహయ నిధి కింద మంజూరైన చెక్కులను గురువారం మండల పరిధిలోని హస్నాబాద్‌లో పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన బొంగు శాంతమ్మ,గుట్టమీది చిన్న మొగులయ్య,దత్తు సాయమ్మ తదితరులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని,అందులో భాగంగా కోర్పోరేట్ ఆసుపత్రుల్లో పేదలు వైద్య చికిత్సలు పొందేందుకు సీఎం సహయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కొత్త వెంటయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై విద్యార్థులతో ఆరా

**బొంరాస్‌పేట్, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** బిఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఆ పార్టీ నాయకులు కొడంగల్ నియోజకవర్గం కేంద్రంలోని గురుకులాలను సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా జ్యోతిబాపూలే బాలుర గురుకులం, కస్తూర్బా గిరిజన బాలికల పాఠశాలలను వారు సందర్శించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలల పట్ల అవాలంభిస్తున్న తీరును వ్యతిరేకిబబిన్నామని అన్నారు. గురుకుల



పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు శుద్ధమైన తాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దౌల్తా బాద్ మాజీ జెడ్పిటీసి కోట్ల మహిపాల్, బొంరాస్ పేట్ మండల బిసి సెల్ అధ్యక్షులు రవి గౌడ్, మాజీ ఎంపిటిసి తిరుపతయ్య, హీరు నాయక్, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం వడ్డిస్తున్న శేఖర్‌రెడ్డి

## సేవ కార్యక్రమాలు ఆధ్యాత్మిక ఉద్ధరణకు పునాది

**కొత్తూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మహోన్నత సేవ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీలోని శ్రీశివమారుతి మందిరంలో గురువారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....అయ్యప్ప మాలధారణ స్వీకరించిన భక్తులకు అన్నదానం చేయడం అత్యంత పవిత్రమైన కార్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తుల ఆధ్యాత్మిక ప్రయాణంలలో ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. అన్నదానం చేయడం ద్వారా భక్తులకు ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఇది మహాపుణ్యకార్యమని అన్నారు. కార్యక్రమానికి సహకరించిన అయ్యప్ప సేవా సమితి సభ్యులకు యెల్లారం శేఖర్‌రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కౌన్సిలర్ సోమ్లానాయక్, విష్ణుమూర్తి, విఠల్‌చారి, కిరణ్‌గుప్తా, వంశీగౌడ్, సాయి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అందె మోహన్ ఎన్నిక



అందె మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**కొత్తూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన అందె మోహన్‌కు దేవేందర్‌ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం రాత్రి కొత్తూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్‌ముదిరాజ్, యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అందె మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా దేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.... షాద్‌నగర్ పట్టణంలో బూత్‌స్థాయి అధ్యక్షుడిగా సేవలందించి, పట్టణ అధ్యక్షుడిగా పార్టీకి ఎన్నో సేవలందించి తనకంటూ ముద్ర వేసుకుని రాష్ట్ర కార్యదర్శిగా సేవలందిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. నేడు మరోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై తన సత్తా నిరూపించుకున్నారన్నారు. యువజన కాంగ్రెస్ విభాగంలో పెద్ద ఎత్తున్న సేవలందించిన అందె మోహన్‌కు మంచి పేరు ఉందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మహిపాల్, నరసింహాముదిరాజ్, అనిల్, మిథున్ తదితరులు ఉన్నారు.

## తండాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షునిగా నియామకపత్రం అందుకుంటున్న బాబునాయక్

**కొత్తూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

లంబాడ హక్కుల పోరాట సమితి కొత్తూర్ మండల అధ్యక్షుడిగా బాబురాజ్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తూర్ మండల పరిధిలోని పులిచర్లకుంట తాండకు చెందిన పాత్లావత్ బాబురాజ్‌నాయక్‌ను కొత్తూర్ మండల లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా పాత్లావత్ బాబురాజ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కెకెఆర్ కన్వెన్షన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో నియోజకవర్గస్థాయి పూర్తి కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి. అందులో భాగంగా కొత్తూర్ మండలం ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడిగా బాబురాజ్‌నాయక్‌కు, రాష్ట్ర ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు రాంబాల్‌నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా బాబురాజ్ నాయక్ మాట్లాడుతూ....తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని తండాల హక్కుల సాధనకు విశ్వాసం వ్యక్తం చేసిన మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆయన హామి ఇచ్చినట్టుగా తండాల అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేస్తానన్న ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర, జిల్లా, తాలూకా కమిటీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలు, అరవై మోసాలు



**శంకర్‌పల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోఆరు గ్యారెంటీలు 60 మోసాల అన్న చందంగా ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తుందని బీజేపీ నేతలు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని గురువారం పట్టణ చౌరస్తా నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శంకర్‌పల్లి డిప్యూటీ తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలసి బిజెపి నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎడాది గడుస్తున్నా ఇప్పటి వరకు హామీలను అమలు చేయడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అరవై మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం అన్నారు. 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి తిరుతాం అని చెప్పిన మాటలు ఎటుపాయె అని ప్రశ్నించారు. వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే అన్నారు. 6 గ్యారంటీలు కాస్త 60 మోసాలుగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం చేశారని ఏడాది పాలనలో ఏమి సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హామీలను అమలు చేసేవరకు ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మోకిల మాజీ సొసైటీ డైరెక్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటేష్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, ఎస్టి మోర్చా ప్రెసిడెంట్ కిషన్ నాయక్, మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు డా. వైభవ్ రెడ్డి, భయానంద్, బాబు నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీని కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు

**శంకర్ పల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ శంకర్ పల్లి నేతలు గురువారం మర్యా దపూర్వకంగా కలిశారు. యూత్ కాంగ్రెస్ మం డల అద్యక్షుడిగా బొల్లారం ప్రశాంత్ రెడ్డి గెలిచిన తర్వాత మాజీ ఎంపీని కలిసి ఆశీర్వా దం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రఘు నందన్ రెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.





అభినవ్‌రెడ్డిని సన్మానిస్తున్న అధికార పార్టీ శ్రేణులు

## పోలెపల్లిలో గెలుపు సంబురాలు

**ఆమనగల్లు, డిసెంబర్05, ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్థానానికి జరిగిన ఎన్నికల్లో భారీ విజయం సాధించిన దారెడ్డి అభినవ్‌రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం వెలువడిన ఫలితాల్లో అభినవ్‌రెడ్డి 3442 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో ఆయన స్వగ్రామం పోలెపల్లి గ్రామంలో అభిమానులు సంబురాలు నిర్వహించారు. గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. అంతకు ముందు అభినవ్‌రెడ్డిని శాలువాలతో సత్కరిం చారు. కాగా అభినవ్‌రెడ్డి అధికార పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీలో తగిన గుర్తింపు పొందారు. దీంతో ఆయన జిల్లా స్థాయి ఎన్నికల్లో విజయం వరించింది.

## ప్రభుత్వ పాఠశాలకు నీటి ట్యాంకు బహూకరణ



నీటి ట్యాంకు బహూకరిస్తున్న దాతలు

**ఆమనగల్లు, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, లైన్స్ క్లబ్ సభ్యుడు వీర బొమ్మ రామ్మోహన్ గుప్త అన్నారు. నిస్వార్ధమైన సేవలకు సమాజంలో చిరకాల గుర్తింపు లభిస్తుందని, సేవా నీరతి తో మెలుగుతే ఉచిత సేవలు నిరుపేద వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు ఆమనగల్లు పట్టణంలోని నవచైతన్య కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలకు వీరబొమ్మ బిక్షపతి, రామ్మోహన్ గుప్త లో తల్లిదండ్రులు వీర బొమ్మ వీర బొమ్మ నారాయణ, వీర బొమ్మ లింగమ్మ స్మారకార్థం నీటి ట్యాంకును లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు తో కలిసి బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో దాత వీరబ్రహ్మ రామ్మోహన్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి లో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను కనీస అవసరాలు తీర్చడానికి దాతలు ముందుకు వస్తే పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన లభిస్తుందని మన ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులు నేటి సమస్యను ఎదుర్కోవడంతో ట్యాంకును బహుకరిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే నీటి పొదుపు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన దాతలను ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, మండెం చంద్రశేఖర్, జూలూరి రమేష్, కొండల్ రెడ్డి, ఎంగలి బాలకృష్ణ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్

**ఆమనగల్లు, డిసెంబర్05, ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ ఆమనగల్లు మండల అధ్యక్షుడిగా వస్పుల శ్రీకాంత్ విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ప్రకారం యువజన కాంగ్రెస్ కమిటీలను ఎన్నికల ద్వారా నియమిస్తుంది. అందులో భాగంగానే యువజన కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ఆమనగల్లు మండల అధ్యక్ష ఎన్నికలు నిర్వహించగా బరిలో దిగిన వస్పుల శ్రీకాంత్ తన సమీప ప్రత్యర్థిపై 200 పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించి యువజన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వస్పుల శ్రీకాంత్ ప్రస్తుతం యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారన్న ఖ్యాతి సొంతం చేసుకున్నారు. కాగా వస్పుల శ్రీకాంత్ విజయం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసి రాజీవ్ చౌరస్తాలో సందడి చేశారు. బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం శాలువాతో శ్రీకాంత్‌ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఎగిరిశెట్టి సత్యం, అబ్దుల్ ఖాదర్, వాటర్‌బాబా, దశరథం, ఖాదర్‌ఖాద్రి తదితరులు ఉన్నారు.

## ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన




రైతులకు మెలుకువలు వివరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

**ఆమనగల్లు, డిసెంబర్05, ప్రభాతవార్త:** ఎరువుల వాడకంలో అవలంభించవలసిన పద్దతులు, జాగ్రత్తలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు గురువారం అవగాహన కల్పించారు. ప్రపంచ నేల దినోత్సవం పుర ష్కరించుకుని వ్యవసాయశాఖ ఆచార్య జయశంకర్ అగ్రికల్చరల్ యూ నివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాంనుంతల రైతువేదిక భవనంలో శాస్త్రవేత్తలు రైతులు సాగులో మెలుకువలు వివరిం చారు. వ్యవసాయశాస్త్రవేత్తలు డా,సిహెచ్ దామోదరరాజు, డాక్టర్ ఏ. మాధవి, ఎం. రాజేశ్వర్‌నాయక్, డా. రామకృష్ణబాబు, డా. కె.పదన్‌చం ద్రారెడ్డిలు పాల్గొని అవగాహన కల్పించారు. భూసార పరీక్ష అనుగుణంగా రైతులు ఎరువులు వాడాలన్నారు. ఇష్టానుసారంగా ఎరువులు వాడకంతో నేలపై అదనపు ఒత్తిడి పెరుగుతుందన్నారు. దీంతో పంట దిగుబడులు నష్టపోవలసి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుసుమ మాధురి, ఏడిఏ డి.ఆదిలక్ష్మి, ఎంఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఏఈఓలు నిఖిత,రైతులు తదిత రులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా

**ధారూరు,డిసెంబర్ 05, ప్రభాతవార్త:** ధారూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రాజు నాయక్ గురువారం పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని అనివార్య కారణాలతో పదవికి రాజీనామా చేస్తున్నానని, దానితోపాటు సొసైటీ డైరెక్టర్ పదవికి సైతం రాజీనామా చేస్తున్నానన్నారు. అత్యవసర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించినట్లు ఆయన తెలిపారు.

## కారోబార్లను పర్మినెంట్ చేయండి

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** నందిగామ మండలంలో పనిచేస్తున్న కారోబార్లను పర్మినెంట్ చేసి వారి సంక్షేమానికి కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు నందిగామ మండల కారోబార్లు వినతిపత్రం అందించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందిగామ మండల కారోబార్లు తమను పర్మినెంట్ చేయడంతో పాటు గత 15 ఏళ్ల నుండి పంచాయతీ కార్యదర్శులు సర్పం చుల మధ్య అనుసంధాన కర్తలుగా పనిచేస్తూ పనిభారం ఎదుర్కొం టున్నామని తెలిపారు. సకాలంలో జీతాలు అందక ఇబ్బందులు పడుతు న్నామని, గత పదేళ్లుగా జీతాలు పెంచమని అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. పాలకులు మారినా తమ బతుకులు అలాగే ఉన్నాయని, తమ జీవన ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని 18 నుండి 25 వేల వరకు నెలసరి జీతం పెంచాలని, సర్వీస్‌లో పనిచేస్తున్నంత కాలం తమకు ప్రమాద బీమా, ఆరోగ్య సంరక్షణ కోసం చర్యలు తీసుకోవడంతో పాటు జీవో నెం.51ని ఎత్తివేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయాన్ని అసెంబ్లీలో లేవనెత్తుతానని హామీ ఇచ్చారు.






దశరథ్ నాయక్ గారిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

## దశరథ్ నాయక్ గారికి ఘన సన్మానం

**కడ్తాల్, నవంబర్ 5, ప్రభాత వార్త:** లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జర్పుల దశరథ్ నాయక్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు గిరిజన సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశరథ్ నాయక్ జాతి కోసం చేస్తున్న నిరంతర పోరాటానికి సరైన ఫలితం లభించిందని తెలిపారు. దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన జాతి మరింత అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజన నాయకులు పూలమాల శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ నాయక్ సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు బాలకృష్ణ శంకర్ నరసింహ పాండు కృష్ణయ్య గణేష్ రాజు బీమన్ శ్రీను సాయి ఇలాగౌడ్ రమేష్ లక్ష్మయ్య గోపాల్ జైపాల్ జంగయ్య యాదయ్య చందు శ్రీకాంత్ అంజి జగన్ కుమార్ రాజు బన్సీ వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టౌన్‌షిప్‌లో సేవలు అందించేందుకు అవకాశం కల్పించండి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్ ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి స్థానిక కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 22 వ తేదిన జరుగనున్న అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు జరుగనున్నాయి. అసోసియేషన్ ఎన్నికల బరిలో అధ్యక్షుడిగా హరిప్రసాద్‌రావు తన ప్యానెల్‌తో కలిసి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తన ప్యానెల్‌లో ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శిగా కేఎస్ఆర్ మూర్తి, కోశాధికారిగా రజనీకాంత్, కార్యవర్గ సభ్యులుగా ఎ. జగదీశ్‌రావు, జిఎస్. ప్రతిభ, పి. వెంకట్ రెడ్డి, పివి. సరిత, వి. కొండయ్య, కె. ప్రగతి, నక్క శ్రీనివాస్, ఎం. మంజులలు పోటీ చేస్తున్నట్లు తన నామినేషన్ సందర్భంగా తెలిపారు. తాను అసోసియేషన్ అధ్యక్షుడిగా మూడు సార్లు, కోశాధికారిగా మూడు సార్లు, మున్సిపల్ కౌన్సిలర్‌గా ఒకసారి పోటీచేసి ఓటమి ఎరుగని నాయకుడిగా ప్రజలమన్ననలు పొందినట్లు తెలిపారు. ఎన్నికల్లో 8 వ సారి పోటీచేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేసినట్లు తెలిపారు. అధ్యక్షుడిగా తనను గెలపించాలని మరోసారి అవినీతిలేని పాలన అందిస్తానని అన్నారు. ఎన్నికల నామినేషన్ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, నాయకులు బి. సత్తిరెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి, కొన్నె శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాప సింగారం జడ్పీ పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ ప్రతాప సింగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో సీసీ కెమెరాల కోరకు ఏర్పాటు చేసిన స్కీన్‌ను మాజీ ఎమ్మెల్యే తిలకించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు బద్దం కుమార్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.


## జాతీయ మహాసభలు కరపత్రలు ఆవిష్కరణ



కర పత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

**పరిగి రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** డిసెంబర్ 18 నుండి 22 వరకు బీహార్ లోని బోధ్‌గయా లో జరిగే బాంసెఫ్ ములనివాసి సంఘ్ 41వ భారత్ ముక్తి మోర్చా 14 వ జాతీయ మహాసభాలను వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్టం నుండి ములనివాసి బహుజనలు పెద్ద ఎత్తున బయలుదేరుతారని పాత్లవత్ గత్యానాయక్ కరపత్రాలు ఆవిష్కరించారు. బహుజన సిద్ధాంతం ప్రకారం 5 రోజులు నిరంతరం దేశంలో ములనివాసి బహుజనుల పై జరుగుతున్న అన్యాయంను పూర్తిగా వివరించి అందరికి అవగాహనా కల్పిస్తారని తెలిపారు. భారీ ఎత్తున బీహార్ లోని బోధ్ గయా చేరుకొని మహాసభలను విజయవంతం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్, మండల నాయకులు బాబ్యానాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మృత్తిక ఆరోగ్య దినోత్సవం



సమావేశంలో పాల్గొన్న ఏడీఏ శంకర్ రాథోడ్

**బొంరాస్‌పేట్,డిసెంబర్ 05, ప్రభాతవార్త:** పరిధిలోని తునికిమెట్ల రైతు వేదికలో ప్రపంచ మృత్తిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్ రైతులకు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవగాహన కల్పించారు. సారవంతమైన భూముల కోసం పచ్చిరొట్ట ఎరువులని వాడాలని, మోతాదుకు మించకుండా ఎరువులు వాడాలని, వరి పంట కోసిన తర్వాత వరి కొయ్యాలని కాల్చరాదని, రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందించారు. నేడు బొంరాస్‌పేట్ మండల పరిదిలోని రైతు వేదికలలో ప్రపంచ మృత్తిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని రైతులకు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఓ తులసి, ఎఈఓలు స్వాతి, పవన్, జగదీష్, ఎఈఓ శైలజ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టీమిండియా కొత్త జెర్సీనీ ఆవిష్కరించిన అడిడాస్ బిసిసిఐ

భారత క్రికెట్ జట్టు అధికారిక కిట్ స్పాన్సర్ అడిడాస్ వరుసగా రెండో ఏడాది కూడ బిసిసిఐతో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్న అడిడాస్ ఇప్పుడు బిసిసిఐ ప్రధాన కార్యలయం ముంబాయిలో భారత మహిళ క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి కొత్త ఓడిఐ జెర్సీని ఆవిష్కరించింది. అయితే ఇందులో విశేషం ఏంటంటే క్రికెట్ చరిత్రలో తొలిసారిగా భారత మహిళలు జట్టుతో కలిసి జెర్సీ ని ఆవిష్కరిండం.

# యూత్ కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తా

**చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి**

**చేవెళ్ళ, డిసెంబరు 5, ప్రభాతవార్త**

చేవెళ్ల మండలంలో యూత్ కాగ్రెస్‌ను పటిష్టం చేసేందుకు నిరంతరం పాటుపడునని చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడుగా మల్గారి కార్తీక్ రెడ్డి ఎనికయ్యరు. ఈ సందర్భంగా చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ నా గెలుపుకు శాయశక్తుల ప్రయత్నం చేసి ఓటు వెసి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. యూత్ కాంగ్రెస్‌ను గ్రామాలల్లో మరింతగా పటిష్టం చేస్తామన్నారు. ప్రతి కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ పట్టిష్ఠతకు సహకరించాలన్నారు.

## గరుకుల పాఠశాలలలోని సమస్యలు పరిష్కరించాలి

**-బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్**



విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్

**చేవెళ్ళ, డిసెంబరు 5, ప్రభాతవార్త**

చేవెళ్ల మండలంలోని గురుకుల పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ డిమాండ్ చేశారు. బుదవారం చేవెళ్ల మండలంలోని ధర్మాసాగర్, ముడిమ్యాల ఎంజెపి హస్టల్,టిఎస్ మోడల్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌వి ప్రతినిధి చటారి దశరథ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.సరైన త్రాగునీరు సౌకర్యం లేక స్నానాలకు కూడ ఇబ్బందులు పడుతున్నారన్నారు. గదులకు కిటికిలు, మరుగుదోడ్లకు తలుపులు లేవని, విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలను ఉపాధ్యాయలు స్వాహ చేస్తున్నారన్నారు. గత కోన్ని రోజులుగా భవనాలకు అద్దేను చెల్లించడంలేదన్నారు.పేద విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా కార్పోరేట్ విద్య దీటుగా పేద విద్యార్థులకకు నాణ్యమైన విద్యను అందించాని మాజీ సిఎం కిసిఆర్ అన్ని వర్గాల విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని, కాంగ్రేస్ ప్రభుత్వం అ లక్ష్యాన్ని నీరుగారుస్తూ, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మండలంలోని గురుకుల పాఠశాల అద్యపకులు విద్యార్థులతో మాట్లాడనివ్వలేదని,కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికి నుండి ఇంటి అద్దెలు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. వందల మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఏ ఒక్క మరుగుదొడ్డి కూడా సక్రమంగా లేదని, బోజనాల గదిలో పపరిశుభ్రంగా చెత్తాచెదారం పెరుకుపోయిందన్నారు. కనీసం విద్యార్థులతో వారి సమస్యలను అడుగెందుకు అనుమతించలేదన్నారు. చలికాలం ప్రారంభమైనప్పటికి వసతి గదులకు కిటికిలు కూడా లేవన్నారు.ప్రజా పాలన లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు.గతంలోగురుల సీట్ల కోసం తల్లిదండ్రుల పోటిపడేవారని, ప్రస్తుతం గురుకుల పాఠాశాల నుండి విద్యార్థులు తల్లిదండ్రులు టిసిలు తీసుకుని వెళ్లిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వీ జిల్లా అద్యక్షుడు గుండమల్ల పాండుగౌడ్, శ్రీధర్‌రావు, జిల్లా నాయకులు లక్ష్మీ నర్సింహరెడ్డి, ఆసీఫ్,తేజ రాకేష్, అభిషేక్,ఉదయ్, పృధ్వి, ఎజాస్, భాస్కర్,ప్రశాంత్,సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**




ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ, డిసెంబరు 5, ప్రభాతవార్త**

అభివృద్దే ద్యేయంగా కాంగ్రేస్ ప్రభుత్వం పనిచేస్తుందని, సిఎం రెవంత్‌రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడించారు. బుదవారం చేవెళ్ల ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో చేవెళ్ల ప్రజా పాలన ఇంచార్జి వినోద్‌రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సిఎం రెవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు లక్షల రుణమాఫీ, విద్యుత్ బిల్లు ఉచితం, గ్యాస్ సిలిండర్‌ను రూ.500లకే అందించామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించేందుకు జాబ్ క్యాలేండర్‌ను విడుదల చేశామన్నారు. నిరుద్యోగులకు 55 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్ద చైర్మన్ ఎలగంటి మదుసూదన్‌రెడ్డి, పోల్యుషన్ బొర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి,చేవెళ్ల మార్కెట్ చైర్మన్ పెంటయ్యగౌడ్, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సినియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి,వసంతం, దర్శన్,శ్రీనివాస్‌గౌడ్,మర్పల్లి క్రిష్ణారెడ్డి,గుండాల రాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ మల్లేష్ యాదవ్, రాములు తదితరులు పాల్గోన్నారు.

## రూ.1200 వందల కోట్లతో కొడంగల్ రోడ్ల అభివృద్ధి



**కొడంగల్ రూరల్, డిసెంబరు 5, ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గం లోని రోడ్ల అభివృద్ధి కి 1200 వందల కోట్లు ప్రత్తిపాదనను ప్రభుత్వనికి పంపించి నాట్టు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి తెలిపారు ప్రతి గ్రామానికి అన్ని తాండలకు బీ టీ లేదా సీసీ రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు ఇదివరకు ఉన్న సింగిల్ రోడ్లు డబుల్ రోడ్లుగా మార్చానున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందరం ప్రశాంత్,రామ్ చెంద్ర రెడ్డి, శివకుమార్ గుప్తా,వెంకట్ రెడ్డి, మల్లికార్జున్,కిష్టప్ప ఆసిప్ ఖాన్, పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి

**ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**యాచారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. ఎంపీడీవో ప్రకటన తెలుపుతూ.. యాచారం మండల పరిధి ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ 2024 బాల బాలికల, కబడి, వాలీబాల్, కోకో, ఫుట్బాల్, అథ్లెటిక్స్, యోగ క్రీడలను నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారందరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచన చేశారు. డిసెంబర్ 7, 8 తేదీలలో అందుబాటులో ఉన్న క్రీడా మైదానాలలో ఆడించి 10, 11, 12, తేదీలలో మండల స్థాయిలలో జరిగే టోర్నమెంట్లకు ఎంపిక చేసి సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామపంచాయతీ కి కన్వీనర్ (హెచ్ఎం) పంచాయతీ కార్యదర్శి , పి ఈటి, పీడీలు సమయంతో పని చేసే విజయవంతం చేయాలని సూచన చేశారు.

## యాచారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పాశం జగన్ ఎన్నిక



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన పాశం జగన్

**యాచారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త** యాచారం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా పోటీ జరగడంతో యాచారం గ్రామానికి చెందిన పాశం జగన్ 1034 అత్యధికంగా ఓట్లు సాధించి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామస్తులు పఠాన్ అఖిల్ ఖాన్, గొట్టే మహేష్ ముదిరాజ్ పోటీ పడగా ప్రజెంట్ జగన్ అధిక ఓట్లు సాధించి యాచారం యూత్ అధ్యక్షులుగా పాశం జగన్, కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులుగా అఖిల్ పఠాన్, గుట్ట మహేష్ ముదిరాజ్ ఎన్నికైనారు. పాశం జగన్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి పనిచేసే అందరి మనల్ని పొంది కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులుగా ఎన్నిక అవ్వడం కాంగ్రెస్ నూతన ఉత్సాహం తో శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

**యాచారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త....** స్థానిక ఎన్నికలు జనవరిలో జరుగుతున్నయనీ అనడానికి యాచా రం మండల ఎంపీడీవో నరేందర్ రెడ్డి గ్రామాలలోనీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల నీ పరిశీలించడం అందుకు సంకేతం అంటున్నారు. ఈ నెలలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పూర్తి సమాచారం, పోలింగ్ కేంద్రాల పరిశీలన, అభ్యంతరాలు, కేంద్రాల తుది జాబితా సంబంధించి న వివరాలను త్వరలో పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలను నిర్ధారించనున్నారు. జనవరి మొదటి వారంలో లేదా రెండవ వారంలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగడం ఖాయమని అంటున్నారు. ఫిబ్రవరి మార్చ్ నేలలలో విద్యార్థులకు పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు ఉంటాయని అందుకు జనవరి నెలలో నే అనుకూలంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామాలలో ఎన్నికల వాతావరణం నెలకొంది.




పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్ రెడ్డి

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**టైగర్ జంగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ స్టేట్ నాయకులు**

**తలకొండపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం మాదిగల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సదస్సు మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో కల్వకుర్తి నియోజకవర్గంలో జరుగు మాదిగల ఆత్మీయ సమేళనం విజయవంతం చేయాలని పిలుపు... ..పార్టీలకతీతంగా కృష్ణ మాదిగ తీసుకున్న నిర్ణయానికే కట్టు బడి ఉంటాంమాదిగ జాతి భవిష్యత్తే మాకుముఖ్యం గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ తీసుకున్న చారిత్రక నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం కొందరి మాల సోదరుల స్వార్ధపరుల కుట్రలకు తలొగ్గి వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న ప్రభుత్వ మొండి వైఖరిని తిప్పికొట్టెందుకు... దండోరా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసేందుకు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అన్న తీసుకున్న నిర్ణయం లో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో జరిగే మదిగల ఆత్మీయ సమేళనానికి మాదిగలు ప్రతి గ్రామం నుండి భారీగా తరాలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో... ముఖ్యాతిథులు టైగర్ జంగయ్య మాదిగ, వీరస్వామి మాదిగ, మబ్బు సాయిలు మాదిగ, మబ్బు రామరాజు మాదిగ, పెరుమాండ్ల జ్యోతయ్య మాదిగ, పోతుగంటి యాదయ్య మాదిగ, పోతుగంటి మల్లేష్ మాదిగ, పోతుగంటి కృష్ణ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి, తుడుం కిరణ్ మాది గజిల్లా ఉపాధ్యక్షులు , కిరణ్ పులే మాదిగ, జిల్లా కార్యదర్శి, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, కుమార్ మాదిగ, మహేష్ మాదిగ,విజయ్ మాదిగ, గణేష్ మాదిగ పత్రిక విలేకరి,రాజు మాదిగ,నారాయణ మాదిగ,పెరుమాండ్ల జంగయ్య మాదిగ,సంపత్ మాదిగ,సంజీవ మాదిగ,సురేష్ మాదిగ,జంగయ్య మాదిగ,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## నరేష్‌కు ఘన సన్మానం



**తలకొండపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాటిక నరేష్ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తాలూకా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఏఎంసి డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేర్చే బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలమత్స్యకార సొసైటీ చైర్మన్ బోల యాదగిరి, ఆవంచ నరసింహారెడ్డి, పుట్టపాండు, తుమ్మ నరసింహ, మిట్టపల్లి సునంద పోతుగంటి గణేష్, ఇటముని మల్లేష్, పెరుమాండ్ల సురేష్, కుమ్మరి యాదగిరి, పి మల్లేష్, మహిపాల్, కృష్ణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలకు కేరాఫ్ కాంగ్రెస్ ఏడాది పాలన

**- బిజెపి పార్టీ మంచాల మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని.. కాంగ్రెస్ అబద్ధపు హామీలకు ఏడాది పాలన నిదర్శనమని బిజెపి పార్టీ మంచాల మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్ మండిపడ్డారు. గురువారం మంచాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు దాన్నే భాషయ్య హాజరై మాట్లాడుతూ..6 గ్యారంటీలు 66 అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వా వైఫల్యమైందని.. బిజెపి పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి నూకం రాజు, గడ్డం రాజేందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు బండి రాజు గౌడ్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు యాట రమేష్, మండల నాయకులు నర్ల రమేష్, నర్ల కృష్ణ, బీజేవైయం నాయకులు వినోద్, బూత్ అధ్యక్షులు పూర్ణ చంద్, అనీల్, బాలరాజు తదితరులున్నారు.



## అంగరంగ వైభవంగా పోచమ్మతల్లి విగ్రహప్రతిష్ట

**కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు**

**శంషాబాద్. డిసెంబర్ 5. ప్రభాతవార్త.** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని రాల్లగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గ్రామస్తులందరి సహకారంతో నిర్మించిన నూతన ఆలయం లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు భక్తుల సమక్షంలోవేద పండితుల మంత్రోచ్చారణల మధ్యన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కమిటీ నేతృత్వంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు గతంలో ఎన్నడు లేని విధంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు . రాళ్ల గూడా తో పాటు శంషాబాద్ పుర పాలక సంఘం పరిధిలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. శుక్రవారం ఉదయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఎయిర్ హోస్టర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

**శంషాబాద్‌లో కేసు నమోదు**

**శంషాబాద్. డిసెంబర్ 5. ప్రభాతవార్త.** బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తున్న విమానంలో ఎయిర్ హోస్టర్స్ పట్ల దురుసుగా ప్రవర్తించిన ప్రయా ణికుడిని శంషాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం బెంగళూరు నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానంలో నరసింహ అనే ప్రయాణికుడు విమానంలోని ఏర్ హోస్టెస్ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె ఫిర్యాదు మేరకు శంషాబాద్ ఆర్జిఐఏ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మపల్లి ఆలయ ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

**శంషాబాద్. డిసెంబర్ 5. ప్రభాతవార్త.** శంషాబాద్ మండలం నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అమ్మపల్లి ఆలయ ప్రహరీ పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. శంషాబాద్ మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్. మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ ముదిరాజ్ సొంత నిధుల తో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం రాజగోపురం నిర్మానం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రాకారం పనులు పూర్తి చేస్తామని ఈ పునర్నిర్మాణ కార్యక్రమం మన చేతుల మీద జరగడం తన పూర్వజన్మ సుకృతం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ నీల మోహన్ నాయక్ మల్కరం మాజీ సర్పంచ్ మాధవి యాదగిరి రెడ్డి.ఆలయ ఇఒ రామశర్మ. కృష్ణ ముదిరాజ్, సందనవెల్లి శ్రీనివాస్ , గుండాల లావణ్య విశ్వనాథం, ఏ మహేష్ కుమార్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పటిష్టానికి కృషి చేయాలి

**మాజీ మంత్రి కేటీఆర్**



**శంషాబాద్. డిసెంబర్ 5. ప్రభాతవార్త.** పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఏకతాటిపైకి వచ్చి పార్టీ పటిష్టనికి కృషి చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ సూచించినట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉదయం కేటీఆర్ ను ఆయన నివాసగృహంలో కలిసి పార్టీ పరిస్థితిని వివరించారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను చేపట్టాల్సి న అవసరం ఉన్నదని కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికిప్పుడు మళ్ళీ ఎన్నికలు జరిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గలవుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు అండ

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి**

**యాచారం డిసెంబర్5, ప్రభాత వార్త....** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలు అనారోగ్య బారిన పడి ఆసుపత్రుల పాలైనప్పుడు ఎంతో అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారము యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నంది వనపర్తి గ్రామంలోని కొంతమందికి సీనియర్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నక్రే శ్రీశైలం, ముచ్చర్ల యాదగిరి, తెలుగమల్ల ప్రశాంత్ కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన మస్కు నరసింహకు, గులాం అక్బర్ కి అభినందనలు తెలిపారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పోలమోని రామకృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులుగా ఎన్నికైన పాశం జగన్ కి అభినందనలు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



అయ్యప్ప స్వామి దేవాలయం లోపూజలు చేస్తున్న యాదగిరి దంపతులు

**నందిగామ డిసెంబర్ 5 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం అంతిరెడ్డి గూడ గ్రామానికి చెందిన గడ్డల యాదగిరి స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బాల్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, బి సుదర్శన్ గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

## కొడంగల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రెడ్డి శ్రీనివాస్

**దౌల్తాబాద్,డిసెంబర్ 05 ప్రభాతవార్త;** యువజన కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులుగా రెడ్డి శ్రీనివాస్ గెలుపొందారు.యువజన కాంగ్రెస్ ఎన్నికలలో నియోజకవర్గ అధ్యక్ష బరిలో నవీన్‌కుమార్,జూనియర్ కృష్ణంరాజు,హస్నాబాద్ శివ,దౌల్తాబాద్ మండలానికి చెందిన రెడ్డి శ్రీనివాస్ లు పోటీ పడగా మొత్తం ఓట్లు 2223 పోలవ్వగా 1942 ఓట్లు రెడ్డి శ్రీనివాస్‌కు రావడంతో నియోజకవర్గ అధ్యక్షులుగా గెలుపొందినట్లు యువజన కాంగ్రెస్ ఎన్నికల నిర్వాహణ కమిటీ ప్రకటించింది.గతంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగిన రెడ్డి శ్రీనివాస్ మరోమారు గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.ఉపాధ్యాక్షులుగా జూనియర్ కృష్ణంరాజు గెలుపొందారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఈ గెలుపుకు సహకరించిన యువజన కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యావాదాలు తెలియజేశారు.

## దౌల్తాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మహిపాల్

దౌల్తాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష బరిలో వొలిగిరి మహిపాల్, కుమ్మరి చంద్రప్ప లు పోటీ పడగా వొలిగిరి మహిపాల్‌కు 743,కుమ్మరి చంద్రప్పకు 606 ఓట్లు రావడంతో దౌల్తాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా వొలిగిరి మహిపాల్,ఉపాధ్యాక్షులుగా కుమ్మరి చంద్రప్ప ఎన్నికయినట్లు వారు తెలిపారు.యువజన కాంగ్రెస్ ఎన్ని కల్లో వారిని దౌల్తాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఉపాధ్యాక్షులుగా ఎన్నుకున్న,సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## మీ దౌర్జన్యాలపై ప్రశ్నిస్తూనే ఉంటాం

**మాజీ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్**

**బీఆర్ఎస్ నేతల అరెస్టుపై విమర్శలు**

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** ఒక ప్రజాప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేసేందుకు వెనకాడుతున్న పోలీసులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై మళ్లీ ఉల్టా కేసులు బనాయిస్తున్నారని ఇదేం విడ్డూరం, ఇదెక్కడి న్యాయం, ఇదేం ప్రజాస్వామ్యం, రేవంత్ రెడ్డి పాలన మార్పు మార్కు ఇదేనా అంటూ మాజీ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్, షాద్‌నగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజా వరప్రసాద్ ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులను పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం తగదని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని కాపాడుదామని రాహుల్‌గాంధీ చేతిలో పట్టుకొని తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణలో అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూనే ఉంటాడని విమర్శించారు. ప్రజల తరుపున పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడతామంటే అదిరేది లేదు, బెదిరేది లేదు అంటూ వ్యాఖ్యానించారు. ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, వెంట పడుతూనే ఉంటామని రాజావరప్రసాద్ స్పష్టంచేశారు.


## ప్రశ్నించే గొంతును నొక్కాలనుకుంటే కాంగ్రెస్ పాలనకు చరమగీతం

**ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్**

**షాద్‌నగర్, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** ప్రజాపాలన పేరుతో నయా రజాకర్ల రాజ్యం మళ్లీ వచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు చూపిస్తున్న జులూంను చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతుందని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించాడని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని గృహ నిర్బంధం చేసి అరెస్టు చేయడం కోసం పోలీసులు దౌర్జన్యంగా తలుపులు పగలగొట్టి అరెస్టు చేయాలనుకోవడం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దర్మార్గమైన చర్య అని, మీరు చేస్తే సంసారం.. వేరేవాళ్లు చేస్తే వ్యభిచారమా అని రాంబల్ నాయక్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తన ఫోన్ ట్యాంపరింగ్ చేశారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వస్తే అక్కడి నుండి వెళ్లిపోయిన ఏసీపీ.. ఎవరో వ్యక్తి హరీష్ రావుపై ఫిర్యాదు చేస్తే అదే పోలీస్‌స్టేషన్‌లో దగ్గరుండి పలు సెక్షన్లు పెట్టి కేసులు బనాయించారని, కౌశిక్ రెడ్డికి మద్దతుగా ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించిన హరీష్‌రావును అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన పేర్కొన్నారు. హరీష్‌రావును అరెస్టు చేశారంటే మీ పాలనకు చరమగీతం పాడినట్టేనని అన్నారు. ఒక సంవత్సర కాలంగా మీరు చేస్తున్న దోపిడీనీ, దుర్మార్గమైన పాలనను ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదని విమర్శించారు.

## మా గోడు వినండి.. వేదన తీర్చండి..!

**ఎమ్మెల్యేను కలిసిన కారోబర్లు**



ఎమ్మెల్యే ముందు గోడు వెళ్ళబోసుకుంటున్న నందిగామ మండల కారోబర్లు

**నందిగామ డిసెంబర్ 5 ప్రభాతవార్త** ప్రభుత్వాలు మారిన.. పాలకులు మారిన మా తలరాతలు మారడం లేదని, ఎమ్మెల్యే గారు మా సమస్యలు పరిష్కరించి తమకు న్యాయం చేయాలని గురువారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందు నందిగామ మండల కారోబర్లు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. గత 15 ఏళ్లుగా కారోబర్లుగా పనిచేస్తూ ప్రజలకు సేవ చేస్తున్న పట్టించుకున్న దిక్కే కరువైందన్నారు. పెరిగిన నిత్యవసర ధరలు కొనలేక, పిల్లలను చదివించుకోలేక చాలీచాలని జీతభత్యాలతో సతమతమవుతున్నామని విచారం వ్యక్తం చేశారు. విధినిర్వాణలో పనిబారం పెరిగిందని, మాకు వేతనాలు పెంచడంతో పాటు కారోబర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చి సమాజంలో గౌరవం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కారోబర్లు లింగం, శ్రీను, సురేష్, కేశవ్, శ్రీను, మల్లేష్, జటావత్ శ్రీనునాయక్, రాజు, సిద్దు, మహేందర్, కృష్ణ ,భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిఘానేత్రాలు.. ప్రగతికి సంకేతాలు

**సీసీ కెమెరాల ఏర్పాటుకు అందరూ సహకరించాలి : ఎస్సై**

**నందిగామ డిసెంబర్ 5 ప్రభాతవార్త**

శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా ఊరూర యజ్ఞంలా చేపట్టిన సీసీ కెమెరాల ఏర్పాటుకు అందరూ సహకరిం చాలని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కోరారు. ఇటీవల సికింద్రాబాద్, శంషాబాద్, షాద్నగర్ పరిసర ప్రదేశాలలో ఉన్న దేవాలయాల గుడిలో విగ్రహాలను ధ్వంసం చేసిన నేపథ్యంలో నేర ప్రవృత్తిని అరికట్టడానికి సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. వెంకమ్మగూడలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చియువతను ప్రశంసించారు. ప్రశాంత జీవనానికి, ప్రశాంతమైన వాతావర్నణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటు. అత్యవసరమన్నారు.



వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా పాలకుర్ల రవికాంత్ గౌడ్ విజయం

రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన పాలకుర్ల రవికాంత్ గౌడ్ ఘన విజయం సాధించారు. రవికాంత్ ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షుడుగా బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ లో ఆయన తనదైన పాత్ర పోషించి తగిన గుర్తింపు పొందారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలపై రవికాంత్ గౌడ్ గలమెత్తి పోరాటాలు చేశారు. రవికాంత్ రాజకీయ నేపథ్యం ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన దివంగత అమనగల్లు మాజీ ఎంపీపీ పాలకుర్ల బుగ్గయ్య గౌడ్ మరియు మాజీ ఎంపీటీసీ ఉమావతి తనయుడు. విద్యార్థి దశలో ఎన్‌స్‌యు ఐ లో చేరి తన రాజకీయ జీవితం ప్రారంభించారు ,ఎన్‌స్ యుఐ రాష్ట్ర కోఆర్డినేటర్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి ఉపాధ్యక్షుడు గా,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గా మరియు ప్రస్తుతం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. రవికాంత్ గౌడ్ మాట్లాడుతూ తన విజయానికి కృషి చేసిన యువ మిత్రలకు ధన్యవాదాలు తెలియచేస్తూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని,అదేవిదంగా తమ ప్యానెల్ రాష్ట్ర, జిల్లా ,కల్వకుర్తి మరియు పలు అసెంబ్లీ సెగ్మెంట్లను కైవసం చేస్తుం దన్నారు. తన విజయానికి సహకరించిన రంగారెడ్డి జిల్లా మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి, పార్టీ శ్రేణులకుకృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**పూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** విద్యుత్ ఘాతంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా,మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయిన ఘటన పూడూరు మండల పరిధిలోని చెన్‌గోముల్ అనుబంధ గ్రామం బార్లావుపల్లిలో చోటుచేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధనరెడ్డి కథనం ప్రకారం గురువారం ఉదయం 11 గంటలకు బార్లావుపల్లి గ్రామ శివారులోని రామచంద్రారెడ్డి పొలంలో కందిపంటకు మందు పిచికారి చేసేందుకు అదే గ్రామానికి చెందిన పామెన రామక్రిష్ణారెడ్డి(58),ఉలచల రామస్వామి ట్రాక్టర్ డ్రైవర్ తోపాటు,చెన్‌గోముల్ గ్రామానికి చెందిన కొంగి నర్సింలు(45)లు కలిసి వెళ్లారు.కంది పంటకు పిచికారి చేస్తున్న సమయంలో ప్రమాదావషత్తు పోలంలోని విద్యుత్తు వైర్లు తగిలి రామక్రిష్ణారెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా, మిగతావారికి గాయాలు అయ్యాయి.గాయాలు అయిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రకి తరళించారు.మృతుడి కుమారుడు బుచ్చిరెడ్డి పిర్యాదుమేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.